సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 17 | మార్చి | 2024 | పేజీలు : 10




## సమాజంలో న్యాయవ్యవస్థ పాత్ర కీలకం

ఏసీబీ కోర్టు ప్రారంభోత్సవంలో హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే



8 లో




# మోగిన నగారా



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 16, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ను శనివారం ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఈసీ ప్రకటన వెలువడిన మరుక్షణం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. రాష్ట్రంలో ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల కు చివర తేది ఏప్రిల్ 25వ తేది. ఏప్రిల్ 26 నామినేషన్ల స్క్రూటిని, ఏప్రిల్ 29వ తేదిన నామినేషన్ల విత్ డ్రాకు అవకాశం ఉంది. మే 13వ తేదిన ఎన్నికలు, మిగతా 2లో..

- అమలులోకి వచ్చిన ప్రవర్తన నియమావళి
- ఎన్నికల కమిషన్ పరిధిలోకి ప్రభుత్వ ఉద్యోగులు
- తెలంగాణలో మే 13న పోలింగ్
- 17 లోకసభ, ఒక అసెంబ్లీ స్థానానికి ఎన్నికలు

---

## కష్ట పడి పని చేసే వారికే ఉద్యోగ అవకాశాలు వస్తాయి

2 లో

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



## బలరామున్ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్

8 లో



## మహిళల ఆర్థిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం

రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి దనసరి సీతక్క

- 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- అర్హులకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్
- అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ఫలాలు అందిస్తాం




ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 16 (మేజర్ న్యూస్): మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి దనసరి సీతక్క అన్నారు. శనివారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి దనసరి సీతక్క ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో 10 లక్షలతో సీసీ రోడ్,10లక్షల తో ప్రాథమిక పాఠశాల ప్రహరి గోడ నిర్మాణం, చిన్న గుంటూరుపల్లెలో 5 లక్షలతో సీసీ రోడ్లు, కాసిందేవిపేట గ్రామం లో 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మిగతా 2లో..

# మోగిన నగారా

మొదటి పేజీ తరువాయి..

జూన్ 4 వ తేదిన ఎన్నికల కౌటింగ్ నిర్వహిస్తారు. అయితే ఎన్నికల షెడ్యూల్ విడదల కావడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల కమిషన్ ఉద్యోగులు గా పని చేయాలి. ఎన్ని కలు ముగిసిన తరువాత ప్రవర్తనా నియమావళిని ఎత్తి వేస్తారు. ప్రభుత్వం నుంచి ప్రభుత్వ సంస్థల నుంచి, కార్పొరేషన్ల నుంచి జీతాలు స్వీకరించే ఏ ఉద్యోగి అయినా ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పూర్తిగా రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. ఎన్నికల కోడ్ ఎత్తివేసేంత వరకు ఈ అంక్షలు కొనసాగుతాయి. ప్రవర్తనా నియమావళి అ ములోకి వచ్చిన తరువాత ఏ రాజకీయ పార్టీకి ప్రయోజనం కలిగించే ఏ కార్యక్రమంలో నైనా ప్రజాధనాన్ని ఉపయోగించకూడదు.

## కోళ్లదాణా మిషన్లో పడి బాలుడు మృతి



వేలేరు మార్చి 16 సూర్య న్యూస్: కోళ్లఫా రంలోని కోళ్లదాణా మిషన్‌లో పడి 3సం వత్సరాల బాలుడు మృతి చెందిన సంఘట న హనుమకొండ జిల్లా వేలేరు మండలం మద్దెలగూడెం గ్రామంలో ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. వేలేరు మండలం మద్దెలగూడెం గ్రామంలోని మహాలక్ష్మి కోళ్ల ఫారంలో బీహార్ నుండి వచ్చిన దిలీప్ పాశ్వాన్ కుటుంబం ఒక సంవత్సర కాలంగా పనిచేస్తున్నా రు. కోళ్ల ఫామ్ లోనే నివాసం ఉంటున్నారు. దిలీప్ పాశ్వాన్, రాధా పాశ్వాన్ దంపతులకు ఐదుగురు మగపిల్లలు. దిలీప్ పాశ్వాన్ రోజువారి పనిలో భాగంగా శుక్రవారం సాయంత్రం తన నాల్గవ కుమారుడైన అభిరాజ్ ను తీసుకొని కోళ్లకు దాణా వేయుటకు వెళ్లాడు. కోళ్లకు దాణా కలుపు సమయంలో కుమారున్ని కోళ్లదాణా మిషన్ పక్కన కూర్చో బెట్టాడు. అనంతరం కోళ్లకు దాణా వేయుటకు వెళ్లాడు. తిరిగి వచ్చి చూసే వరకు కుమారుడు కనబడడం లేదు. వారు నివాసం ఉంటున్న రూముకు వెళ్లి భార్యను అడగగా ఇటువైపు రాలేదని, భార్యాభర్తలు ఇద్దరు కలిసి కోళ్ల ఫారం అంతా వెతికారు. చివరకు కోళ్లదాణా మిషన్లో చూడగా కుమారుడు అభిరాజ్ మృతి చెంది ఉన్నాడు. భర్త దిలీప్ పాశ్వాన్ నిర్లక్ష్యం కారణంగానే తన కుమారుడు మృతి చెందాడని భార్య రాధా పాశ్వాన్ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వేలేరు ఎస్సై హరిత తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత




వేలేరు మార్చి 16 సూర్య న్యూస్: వేలేరు పోలీస్ స్టేష న్ పరిధిలోని పిచరా గ్రా లో అక్రమంగా అనుమతు లు లేకుండా ఇసుక తరలి స్తున్నటువంటి శివరాత్రి కొమురయ్య ట/ా సమ్మ య్య ఖీఖ 03 ఉగ4297 నెంబర్ గల ట్రాక్టర్ శాలపెల్లి సమీపంలో పెట్రో లింగ్ లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇసుక ట్రాక్టర్ గుర్తించి పట్టుకోని కేసు నమోదు చేసినట్లు వేలేరు ఎస్సై డి హరిత తెలిపారు. ఇట్టి ఇసుకను పిచరా గ్రామ శివారు నుండి దొంగ తనంగా ట్రాక్టర్ ఇసుకను నింపుకొని వేలేరు గ్రామం లో అధిక ధరలకుఅమ్ముకొని డబ్బులు సంపాదించుకుం టున్నారని మండల పరిధిలోని ఏ వాహనమైన అక్రమౌగా, అనుమ తులు లేకుండా ఇసుక కానీ మట్టి తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఇప్పటినుండి అయినా వాహన యజమానులు అక్రమ ఇసుక తరలించడం ఆపాలని అన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞానానికి మూలాలు

**పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క )**



ఏటూరునాగారం మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య: గ్రంథాలయాలు విజ్ఞానానికి మూలాలని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలో శనివారం గ్రంథాలయాన్ని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన దూపటి సతీష్(కాని స్టేబుల్) తన సొంత ఖర్చులతో డీఎస్టీ పాఠశాల భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. గ్రంథాలయంను ప్రారంభించిన సీతక్క మాట్లాడుతూ చిన్నారులకు, యువతకు, పెద్దలకు, మేధావులకు విజ్ఞానం పెంచేందుకు కృషి చేసిన కానిస్టేబుల్ సతీష్కు అభినందనలు తెలిపారు. అలాగే సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారన్నారు.

అనంతరం కు ఆటోగ్రాఫ్ చేసి ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో వీఏఓలు, గ్రామస్తులు, పాఠశాల టీచర్లు, నాయకులు చేల వినయ్, రాజశేఖర్, ఠాగూర్, సర్దార్, సంపత్, సోమయ్య, గ్రామయువకులు పాల్గొన్నారు.



## కష్ట పడి పని చేసే వారికే ఉద్యోగ అవకాశాలు వస్తాయి

హనుమకొండ సూర్య ప్రతినిధి,మార్చి 16, మేజర్ న్యూస్: కష్టపడి పని చేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవ కాశాలు క్యూ కడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం వరంగ్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో టిఎంఐ ఫౌండేషన్ సహకారంతో హనుమకొండ ప్రభుత్వ డిగ్రి కళాశాలలో నిరుద్యోగ యువతకై మోగా జాబ్ మేళా ను నిర్వహించారు. ముందుగా సిపి అంబర్ కిషోర్ ఝా జ్యోతి ప్రజ్వల చేసి మోగా జాబ్ మేళా ను ప్రారంభించారు. అనంతరం కంపెనీ లో పని చేసేందుకు నిరుద్యోగ యువత కు ఉద్యోగ నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వెయ్యికిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుం దని అన్నారు. యువత ఖాళీగా ఉండకుండా తన విద్యా అర్హత కు తగిన ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాల ను సాధించ వచ్చునని అన్నారు. యువతకు వచ్చిన అవకాశా లను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగి పోవాలన్నా రు. ప్రపంచంలో ఎంత మందివ్యాపారస్తులు వారికి లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారు అనుకున్న లక్ష్యాలను చేరుకున్నారని చెప్పారు. అలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగి పోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి, టీఎంఐ ఫౌండేషన్ చైర్మన్ మురళీధరన్, ఏసిపిలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, ఇన్స్ స్పెక్టర్లు సతీష్, సంజీవ్, సత్యనారాయణ రెడ్డి, షూకూర్, కెడిసి ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, టిఎంఐ ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి
# సంపూర్ణ సహకారం



మొదటి పేజీ తరువాయి..

వేంకటాపూర్ మండలం లోనిలక్ష్మి దేవిపేట భూర్గు పేట గ్రామం మధ్యలో ఉన్న బొదర వాగు పై కోటి పదిహేను లక్షల రూపాయల నిధులతో హై లెవల్ నుతన వంతెన నిర్మాణ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు - 104, గోవిందారావుపేట - 45, వేంకటా పూర్ - 77 మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం గ్రామీణ మంచినీటి సరాఫరా విభాగంచే జిల్లాలోని గ్రామ పంచాయితి సెక్రెటరీ లకు త్రాగునీటి పరిక్ష పరికరాలను (క్లోరోస్కోప్) మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దనసరి సీతక్క మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇప్పటికే మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం అందించమని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందని, పెండిౌగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాది మురక్ చేక్కు లను అందించడం జరిగిందని న్నారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లానే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఆన్నారు. రాబోయే వేసవి కాలంలో జిల్లా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు అన్ని ఏర్పాట్లూ చేసుకోవాలని, గ్రామ పంచాయితి పరిధిలోని ఓహెచ్ఎస్ఆర్ లలోనీ నీటి నీ పరీక్షించి వాటర్ విడుదల చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సిహెచ్ మహేందర్ జి, ఆర్డిఓ సత్య పాల్ రెడ్డి, ఆర్ డబ్లుఎస్ ఎస్ఈ మలేశం, ఎంపిపి గండ్ర కోట శ్రీదేవి, రజిత, ప్రజా ప్రతినిధిలు, సంబంధిత అధకారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కవిత అరెస్టుకు నిరసనగా రాస్తారోకో ధర్నా



## ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్ రావు

తొర్రూర్ మార్చ్ 16 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ బస్టాండ్ ఆవరణలో బి.ఆర్ఎస్ .పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా. కల్వకుంట్ల కవిత.ను అక్రమంగా ఈ డి అరెస్ట్ చేసిందంటూ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ .పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల. కవిత అక్రమ అరెస్ట్ బిజెపి, కాంగ్రెస్ రాజకీయంగా భారత రాష్ట్ర సమితిని దెబ్బ తీయడానికి ఆడుతున్న డ్రామా అని అన్నారు బిజెపి అధికారాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా దర్యాప్తు సంస్థలను తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవటం సిగ్గు చేటని, కవిత ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అక్రమ అరెస్టు ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ధర్నా కార్యక్రమంలో తొర్రూర్ రాయపర్తి పెద వంగర మండల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం అక్రమం

మహబూబాబాద్, టౌన్, మార్చి16. మేజర్ న్యూస్ (సూర్య): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ ను నిరసిస్తూ శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని నెహ్రూ సెంటర్ లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జిలు ధరించి రహదారి పై బైటయించి రాస్తారోకో నిర్వహించారు. పార్టీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదలు చేశారు. రహదారి పై వాహనాలు నిలిచిపోయి రాకపోకలు స్తంబించాయి. ఈ సందర్బంగా జడ్పి చైర్ పర్సన్ భిందు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజా స్వామికమనిగతంలో





రెండు సార్లు నోటీసులు ఇచ్చి, లోక సభ ఎన్నికల షెడ్యూల్ రానున్న సమయంలో ఒక రోజు ముందు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కవితను అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. కవిత అరెస్ట్ వెనుక బీజేపీ రాజకీయ కుట్ర ఉందని రానున్న లోక సభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నిఇబ్బందులకు గురి చేసేందుకే కవితను అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఈ రాస్తారోకో లో బి.ఆర్.ఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతాంగానికి రైతు బంధు నిధులు విడుదల చేయాలి

**- త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి**

**- గ్రామాలలో ప్రత్యేక నిధులు కేటాయించాలి**

**- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా**

మరిపెడ,మార్చి 16,మేజర్ న్యూస్(సూర్య):రబి సీజన్ ప్రారంభమై నేటికీ మూడు నెలలు కావస్తున్న రైతుబంధు విడుదల చేయడం లో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని వెంటనే నిధులు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రబి సీజన్లో పెట్టుబడులు లేక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో పడుతున్నారని,బ్యాంకర్లు కొత్త అప్పులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని కొత్త అప్పులు ఇచ్చే విధంగా ఏర్పాటు చేసి రైతు బంధు నిధులు వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు



తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.వేసవికాలం ప్రారంభమైన సందర్భంగా త్రాగునీటి ఎద్దడి రాకుండా గ్రామాలలో ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలకు త్రాగునీరు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్ ,బానోత్ లింగయ్యా, లూనావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దీపా దాస్ మున్సిని కలిసిన యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి



తొర్రూర్ మార్చ్ 16 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్సి ని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని నివాసంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినారు. వారి భేటీలో పార్టీ వ్యవహారాలు పాలకుర్తి నియోజకవర్గ సమస్యలు చర్చించారు.

# బిజెపి మండల అధ్యక్షుడిగా గుండెబోయిన మల్లేష్



గూడూరు మార్చి 16 మెజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన బిజెపి రాష్ట్ర జిల్లా కార్యకర్తల సమావేశంలో గూడూరు మండల బిజెపి మండల అధ్యక్షుడిగా గుండె బోయిన మల్లేష్ న్నో ఎన్నుకున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా గూడూరు బిజెపి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన గుండెబోయిన మల్లేష్ మాట్లాడుతూ తనకు అధ్యక్ష నియామకానికి సహకరించిన మానుకోట జిల్లా బిజెపి అధ్యక్షులు వెంకటేశ్వరరావు రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ నన్ను బిజెపి పార్టీ గుర్తించి ఇంత పెద్ద బాధ్యత చెప్పినందుకు మండలంలోని ప్రతి బిజెపి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు

# తొర్రూర్ రూరల్ మండల బి.జే.పి.అధ్యక్షుడిగా కస్తూరి పులేందర్



తొర్రూర్ మార్చి 16 మేజర్ న్యూస్ (సూర్య): కస్తూరి పులేందర్ను తొర్రూర్ రూరల్ మండల అధ్యక్షుడిగామానుకోట జిల్లా బిజెపి అధ్యక్షులు యలమంచిలి. వెంకటేశ్వరరావు, నియమించారు. కస్తూరి పులేందర్ గతంలో తొర్రూర్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా, తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శిగా, మండల అధ్యక్షుడిగాపనిచేసారు. ఈ సందర్భంగా పులేందర్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో తొర్రూర్ రూరల్ మండల అధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షునికి,, నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ చందర్ రెడ్డి, యాప.సీతయ్య , పాలకుర్తి నియోజవర్గ నాయకులు లేగ. రామ్మోహన్ రెడ్డి, పాకనాటి. దామోదర్ రెడ్డి, జల్లా ప్రధాన కార్యదర్శులు మోసంగి. మురళి, ,ధర్మారపు. వెంకన్న, తొర్రూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్, జిలా కార్యదర్శి కొలుపుల .శంకర్, పాలకుర్తి నియోజకవర్గ నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి , కన్వీనర్ పూసాల. శ్రీమాన్ ,కో . కన్వీనర్ సుంకరనేని .కోటి , సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు.తనపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతనువమ్ముచేయకుండా పార్టీ అభివృద్ధి కొరకు కృషి చెస్తాని, మూడో సారి మోడి ని ప్రధానిగా చూడటం కోసం, భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుక రావడం కోసం సైనికుడి వలె కృషి చేస్తానని వివరించారు.

## దళిత రిపోర్టర్ పై దాడి నిందితులని శిక్షించాలి

### కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ డిమాండ్



కాటారం, మార్చ్ 16, మేజర్ సూర్య న్యూస్: సమాజం లో జరుగుతున్న రేషన్ బియ్యం, ఇసుకమాఫియా వంటి అక్రమాలపై నిజాలు రాస్తూ పత్రిక ధర్మాన్ని పాటిస్తున్న దళిత రిపోర్టర్ పై దాడి నిందితులను కఠినంగా శిక్షించాలని కాటారం ఎమ్మార్పిఎస్ మాదిగ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. గత కొన్ని రోజుల క్రితం చెన్నూర్ ప్రెస్ క్లబ్ సభ్యుడు గా ఉన్న ప్రజాజ్యోతి రిపోర్టర్ పత్రిక ద్వారా అక్కడి పరిధిలో చోటుచేసుకుంటున్న అక్రమాలపై కథనాలు ఇవ్వగా కొందరు వ్యక్తులు దాడికి పాల్పడడం దారుణమని దీన్ని ఎమ్మార్పిఎస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని చిరంజీవి మండిపడ్డారు. పత్రిక స్వేచ్ఛకు భంగం కల్గించిన ఎంతటి వ్యక్తులైన వదిలి పెట్టొద్దని వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేసి కటకటాల్లోకి పంపించాలని చిరంజీవి ప్రభుత్వాన్ని కోరారు.

## తొర్రూర్ బి.ఆర్.ఎస్. ధర్నాలో 9వ వార్డ్ యువ గలం

### యువ నాయకులు చకిలేల మణిరాజ్



తొర్రూర్ మార్చ్ 16 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ బి.ఆర్.యస్ ధర్నాకు 9వ వార్డు నుండి తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ చకిలేల. అలివేణి నాగరాజు, యువ నాయకులు చకిలేల.మణిరాజ్. ఆధ్వర్యంలో 9వ వార్డు బి. ఆర్. ఎస్ .పార్టీ అధ్యక్షులు గుమ్మడవెల్లి. శ్రీను, ఉపాధ్యక్షుడు కిన్నెర. సతీష్, ప్రధాన కార్యదర్శి నిమ్మల .శేఖర్ ,సోషల్ మీడియా ఇంచార్జ్ ,మారోజు నరేష్ కుమార్, కోశాధికారి బండారి.. కిరణ్ కుమార్, యూత్ అధ్యక్షులు మాదాటి. దినేష్ ,తొర్రూర్ బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. హనుమాన్ల. ప్రదీప్ రెడ్డి 9 వ వార్డు అధ్యక్షుడు గంధం. తిరుపతి ,సోషల్ మీడియా గండి. కార్తీక్ వార్డు యూత్ సభ్యులు నిహార్ రెడ్డి గజ్జల. జీవన్, యువ నాయకులతో కలిసి కల్వకుంట్ల .కవిత, అరెస్టుకు నిరసనగా తోరూర్ లో జరిగిన ధర్నా రాస్తారోకో కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి. దయాకర్ రావు, పాల్గొన్న కార్యక్రమంలో పాల్గొనటానికి 9 వ వార్డు నుండి కార్యకర్తలు నాయకులు బయలుదేరి దయాకర్ రావు. ఆధ్వర్యంలో కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ జరిగిన రాస్తారోకో , ధర్నాలో, పాల్గొన్నారు.

## ఎస్ఐ అరుణ్ కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిక్షపతి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఇటీవల చెన్నారావుపేట ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గూడ అరుణ్ కుమార్ ను కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు, పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన పోలెపల్లి బిక్షపతి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఆయనకు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాచర్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు పరీక్షల పాడ్స్ పంపిణి

### చాప బాబు దొర రోసా అధ్యక్షులు




ఏటూరునాగారం మార్చి 16మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునా గారౌ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల ( రోసా ) ఆధ్వర్యం లో 10వ, తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, 2 పెన్నులు, పెన్సిల్, రబ్బర్, చాక్ మార్ మొదలగు వస్తువులను పంపిణి చేసినట్లు చాప బాబు దొర తెలియజేసారు. శనివారం రోజున ఆకులవారి ఘనపురం గురుకుల పాఠశాలకు పూర్వ విద్యార్థులు సందర్శించి 10వ,తరగతి విద్యార్థులతో మాటా ్డుతూ! ప్రతి ఒక్కరు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన తమ తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలన్నారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఐ ఆర్ ఎస్, జడ్జిలుగా, ఎమ్మార్వోలుగా, లాయర్లుగా, ఎంపీడీవోలుగా, డాక్టర్లుగా, ప్రొఫెసర్లుగా, ఇంజనీర్లుగా, పోలీస్ ఆఫీసర్లుగా, మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారన్నారు. మీరు కూడా ఉన్నత చదివి తల్లిదండ్రులకు బాసటగా నిలువాలన్నారు. 10/10 మార్కులు సాధించిన ప్రతి విద్యార్థులకు కమిటీ ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ రాజారామ్, రోసా ఉపాధ్యక్షులు కొమురం ప్రభాకర్, కార్యదర్శి పులుసం పురుషోత్తం, భవాని శంకర్, రవీందర్, ఉస్సిలాల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా నెమలి సాంబయ్య



గూడూరు మార్చి 16 మేజర్ మేజర్ న్యూస్ (సూర్య ) ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నెమలి. సాంబయ్యను నియమించినట్లుగా ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడఎల్లయ్య అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు పందుల సంజీవ, ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్ర ఎల్లయ్య ల.ఆదేశానుసారంగా ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేస్తూ పునర్నిర్మాణంలో భాగంగా నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందనిరాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా మాదిగల సత్తా చాటుతామని రెండు దఫాల అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ లోమాదిగ ఉపకులాలను మోసం చేసిందని మండలం నూతన కమిటీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా నెమలి సాంబయ్య, దళిత రత్న కొండ్రు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి హెచ్ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జనగాం మహేష్ ప్రచార కార్యదర్శి మైదం నాగరాజు, పోలేపాక యాకయ్య,సహాయ కార్యదర్శి కొమ్ముల శ్రీనివాస్, కోశాధికారి గద్దల బాబు,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఆయన అన్నారు,

## వ్యవసాయ సహకార పరపతి సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ



ఆత్మకూర్ మార్చి 16, (సూర్య న్యూస్):ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకారఅధికారి జి నాగేశ్వరరావు హాజరయ్యారు భూమి పూజ అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ 80 లక్షలతో చేపడుతున్న భవన నిర్మాణాన్ని నాలుగు నెలల్లో పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని పెంచికలపేట సహకార సంఘం ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. రైతులకు రుణాలు అందజేయడంలోనూ సహకార సంఘం అభివృద్ధిలో ధనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పెంచికలపేట సహకార సంఘా బలోపేతానికి పాలకవర్గం ఎంతగానో కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ కడారి రఘునాథ రావు, ఎంపిటిసి వరుణ్ గాంధీ సీఈఓ లక్ష్మయ్య, పాలకవర్గం డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



మంగపేట, మార్చి 16, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలంలోని అఖినే పల్లి మల్లారం గ్రామంకి చెందిన పూజారి నరేష్ (28) ఇటీవల మృతి చెందగా శనివారం శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ , ట్రస్ట్ సభ్యులుతో కలిసి పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. అనంతరం దశ దిన కర్మలకు 25 కేజీల బియ్యం 4000/-రూపాయలను అందజేశారు. అనంతరం బాడిష నాగ రమేష్ మాట్లాడుతూ నిరుపేదలకు శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఇందారపు రమేష్, మునిగేల మహేష్, బాడిశ నవీన్, చౌలం వేణు, కొమరం నితిన్, జాన పట్ల జయరాజు మరియు పెసా జిల్లా అధ్యక్షులు డబ్బుల ముత్యా లరావు, రూప భద్రయ్య, నాగుల రవి, గగ్గురి శివ, అప్పినబోయిన వెంకన్న, సెగ్గం ప్రవీణ్, కంతి సాయి, నాగ సడాలు, శైలజ, అక్కేమ్మ, అలివేలు, విజయలక్ష్మి, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు

### మండల బిఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి



కాటారం, మార్చ్ 16, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో అక్రమ అరెస్టుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని కేంద్ర, ప్రభుత్వము ఖూనీ చేస్తున్నాయని మహిళా అధ్యక్షురాలు రత్నా సౌజన్య రెడ్డీ అన్నారు.కేంద్ర, ప్రభుత్వం దొంగల్లాగా వ్యవహరించి కల్వకుంట్ల కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. అధికారం తమ చేతిలోకి రాగానే నిజాయితీగా ఉన్న బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. . తమపై అనవసరంగా బురదజల్లే ప్రయత్నాన్ని మానుకోవాలని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నిన్న శుక్రవారం అని తెలిసి కూడా ఆమెను విచారణ పేరుతో ఇంటిలో సోదలు నిర్వహించి కావాలని సాయంత్రం అరెస్టు చేసిన ఈడి సుప్రీంకోర్టు ఆదేశాలను పక్కనపెట్టి ఇలాంటి చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. ఈ అరెస్టును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సూచించారు. ఇలాంటి అరెస్టులు తమ పార్టీ నాయకులకు కొత్తవి కాదని ఉద్యమ సమయంలో ఎన్నో అరెస్టులు జరిగిన భయపడలేదని సూచించారు. అక్రమ అరెస్టులు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన సమయం వస్తుందని సూచించారు.

# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు నిరసిస్తూ నిరసన



## భగ్గుమన్న ఖానాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్టు చేయడం

## రాజకీయ దుశ్చర్యలో భాగమే

## బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో

## కేంద్ర ప్రభుత్వ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

ఖానాపూర్ మర్చి 16, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని బిఆర్ఎస్ కార్యకర్తల నిరసన లో భాగంగా లిక్కర్ స్కాం కేసులో సంబంధం లేని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఈడి అధికారుల అక్రమ అరెస్టును నిరశిస్తూ ఖానాపురం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశిస్తూ ఒడిసిఎంస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్,ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,జడ్పీటీసీ బత్తిని స్వప్న-శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రెండు జాతీయ పార్టీల లోపాయికారి ఒప్పందం మేరకు అధికార పార్టీలకు చెంచాలుగా ఉన్న ఈడి అధికారులు లీగల్ ప్రొసీజర్ ను పరిగణనలోకి తీసుకోకుండా ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని అన్నారు.దీన్ని రాజకీయ దుశ్చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ సహాయం ఉపేందర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, సొసైటీ డైరెక్టర్లు సొంటి లక్ష్మణ్ మేకల కుమారస్వామి కో అప్షన్ సభ్యులు షేక్ మస్తాన్,మైనార్టీ సెల్ అధ్యక్షులు అజహార్, మహిళా అధ్యక్షురాలు కుందన పెల్లి శైలజ, కార్మిక విభాగం అధ్యక్షులు అల్లావుద్దీన్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్,యాకుబ్ పాషా,పైండ్ల యాదగిరి, జాటోత్ రమేష్ పార్టీ నాయకులు మౌలానా తక్కలపల్లి బాబురావు,పోతురాజు కట్టయ్య,రెడ్డి నాగార్జున రెడ్డి, బోడ పూలు నాయక్, మర్రి రామస్వామి,గంగాపురం అనిల్,గుగులోతు సుమన్,తరాల శ్రీనివాస్, కోడూరి స్వామి,సోమారపు రాజశేఖర్, నెలమర్రి నాగరాజు,మహ్మద్ గులాం మహ్మద్, నజీర్,గుగులోతు బాలు నాయక్,భోగి సురేష్,ఎరుకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేత

మంగపేట, మార్చి 16, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండల కేంద్రంలోని గంపోనిగూడెంలో గల రైతు వేదికలో కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కులను స్ధానిక ఎంఆర్ ఓ వీరస్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అర్హులైన లబ్దిదారులకు సుమారు 137 కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేయగా 8 మందికి షాదీ ముబారక్ చెక్కులు అందజేసినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీటీ మల్లేశ్వర్ రావు, ఆర్ ఐ ఏసు పాదం, జూనియర్ అసిస్టెంట్ నాగార్జున మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం నాయక్‌కు స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): భారతీయ జనతా పార్టీ లో చేరి మొదటిసారిగా నర్సంపేట కి విచ్చేసిన మహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ను పట్టణంలోని కార్యాలయంలో బీజేపీ శ్రేణులు శాలువ తో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కంభంపాటి ప్రతాప్, చేరికల కమిటీ ఇన్చార్జ్ గోగుల రాణ ప్రతాప్ రెడ్డి, యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు, శీలం రాంబాబు ,కౌన్సలర్లు జుర్రు రాజు,మినుములు రాజు,వీరన్న, గోల్య నాయక్, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శక్తి కేంద్ర ఇన్చార్యులు బూత్ అధ్యక్షులు మహిళా మోర్చా నాయకులు యువమోర్చా నాయకులు సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్త తొడుసు ఇస్తారి మరణం

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



కురవి మార్చి 16, మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం కందికొండ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త తొడుసు ఇస్తారి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు . విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మృతుని భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా వారి వెంట బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరి సురేష్ ,సీనియర్ నాయకులు బండి మాదవయ్య ,కొప్పుల వెంకటేశ్వర్లు,మెట్టుఉప్పలయ్య , బి ఆర్ ఎస్ నాయకులు వడ్డూరి మహేష్,ధారవత్ నరసింహ, వెంకన్న, రమేష్,గిరి,సృజన్.తదితరులున్నారు.

# ఉప్పరపల్లిలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య (ఆర్ బిఎస్ కె)కార్యక్రమం ద్వారా ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కె నర్సంపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి స్వర్ణలత ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరిశీలన చేసి అవసరమైన మందులు అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత మాట్లాడుతూ ఆర్ బి ఎస్ కే ద్వారా 6 నుండి 18 సంవత్సరాల లోపు విద్యార్థులకు, ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఏ సమస్యకైనా వైద్యం అందిస్తామని తెలుపుతూ సమస్య తీవ్ర తరం అయితే వరంగల్ ఎంజీఎంకి ఉన్నత వైద్య పరీక్షల కోసం పంపుతామని తెలిపారు. రక్తహీనతతో బాధపడే వారి సంఖ్య ఇటీవలి కాలంలో రోజురోజుకి పెరుగుతుందని ఐరన్ లోపం వల్ల రక్తహీనత వస్తుందని రక్తహీనతను నివారించడానికి ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, నిత్యం వ్యాయామం చేయాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.ఆకుకూరలు, పచ్చటి కూరగాయలు ఆరోగ్యానికి చాలా మంచిదని వీటిలో ఐరన్ ఎక్కువగా ఉంటుంద న్నారు. ఆకుకూరల్లో ఫోలేట్ కూడా ఎక్కువగా ఉంటుందని వీటి కారణంగా ఏ సమస్య రాకుండా చూసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మహమ్మద్ జులేఖ, ఉప్పరపల్లి ఆశా కార్యకర్తలు హేమలత, డి.రాజమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే 150 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.డిజిటల్ హిమోగ్లోబిన్ మిషన్ ద్వారా శరీరంలో హిమోగ్లోబిన్ శాతాన్ని నిర్ధారించారు. రక్తహీనత ఉన్నవారికి ఐరన్, పోలిక్ యాసిడ్ మాత్రలను ఉచితంగా అందించారు.ఒక విద్యార్థినిని వైద్య పరీక్షల నిమిత్తం ఎంజీఎం కు సిఫారసు చేశారు.



# మండలంలో పలు శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

గూడూరు మార్చి 16 మేజర్ న్యూస్ (సూర్య ): శనివారం రోజున.మండలంలోని సీతానగరం గ్రామంలో జరిగిన పలు వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు పెట్టి ఆశీర్వదించారు అనంతరం మండలం లోని బ్రహ్మనపల్లి గ్రామ అధ్యక్షుడు ముత్యం శ్రీను మాతృమూర్తి ముత్యం గౌరమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకొని ఇంటికి వెళ్ళి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు వైస్ ఎంపిపి ఆరే వీరన్న మండల భారాస పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ కటార్ సింగ్ , మన్మోహన్ రెడ్డి సోము,రమేష్, సురేష్, మంగిలాల్, వెంకన్న , భారాస నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవితది అక్రమ అరెస్ట్



**ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్టు చేయడం**

**రాజకీయ దుశ్చర్యలో భాగమే**

**కవితను విడుదల చేయకుంటే**

**ఉద్యమం ఉధృతం చేస్తాం : బీఆర్ఎస్ శ్రేణులు**

**మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్ నాయకులు**

నర్సంపేట :మేజర్ న్యూస్ (సూర్య ): లిక్కర్ స్కాం కేసులో సంబంధం లేని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఈడి అధికారులు అక్రమ అరెస్టు చేశారంటు నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణం లోని అమరవీరుల స్థూపం దగ్గర కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ మాట్లాడుతూమాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిరసనకార్యక్రమంనిర్వహిస్తున్నామని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రెండు జాతీయ పార్టీల లోపాయికారి ఒప్పందం మేరకు అధికార పార్టీలకు చెంచాలుగా ఉన్న ఈడి అధికారులు లీగల్ ప్రొసీజర్ ను పరిగణనలోకి తీసుకోకుండా ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని,దీన్ని రాజకీయ దుశ్చర్యగా భావిస్తున్నామని అన్నారు. వెంటనే ఎమ్మెల్సీ కవితను విడుదల చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోమండ్ల జయ గోపాల్ రెడ్డి , బీ ఆర్టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వవే నుముద్దల శ్రీధర్ రెడ్డి ,కౌన్సిలర్స్ దేవోజు తిరుమల సదానందం,బాణాల ఇందిరా రాంబాబు, నాగిషెట్టి పద్మ ప్రసాద్,రామసహాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి, మాదన్నపేట సర్పంచ్ మోలుగురి చంద్రమౌళి, నాగుర్లపల్లి సర్పంచ్ తిరుపతి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇర్ల నర్సింహా రాములు, రావుల సతీష్,బిరం నాగిరెడ్డి,మద్దెల సాంబయ్య,పెండ్యాల యాదగిరి,సంపంగి సాలయ్య, పోతరాజు బాబు,పైసా ప్రవీణ్, ఎండీ ఇర్ఫాన్,దండిగా రమేష్,పేరుమండ్ల ప్రభాకర్,నల్ల రవీందర్, వాసం కరుణా, ఉమరాని, దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్రుని దర్శించుకున్న మానుకోట పార్లమెంటు బిజెపి అభ్యర్థి మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్

కురవి మార్చి 16 మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ఎంపి అజ్మీర సీతారాం నాయక్ బిజెపి మానుకోట పార్లమెంటు అభ్యర్థిగా ఖరారైన సంధర్భంగా భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారి వెంట జిల్లా అధ్యక్షులు వై.వి రావు, వెంకట్ నారాయణ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రాంచందర్ రావు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొణతం పెంటయ్య, కురవి మండల అధ్యక్షులు శ్రీ రామోజు నాగరాజు, ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాంబాబు నాయక్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లు చెల్పూరు వెంకన్న , మాజీ మండల అధ్యక్షులు బద్రి గౌడ్ రాష్ట్ర నాయకులు కే సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి కోడి రామకృష్ణ బుక్క శంకర్ రావు మాలోతు వెంకన్న, కృష్ణ, దిలీప్ తదితరులున్నారు.

# గ్రామాల్లో ఇంటి పన్నులను వసూలు చేయాలి



**నర్సంపేట ఇన్చార్జి డిఎల్ పిఓ వేదవతి**

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నులను విధిగా వసూలు చేయాలని వరంగల్ డిఎల్ పిఓ, నర్సంపేట ఇన్చార్జి డిఎల్ పిఓ వేదవతి అన్నారు. శనివారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామపంచాయతీ నర్సరీని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నులను విధిగా వసూలు చేయాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. గ్రామపంచాయతీ నర్సరీలలో మొక్కలకు ప్రతిరోజు నీటిని అందిస్తూ సంరక్షించాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిర్లక్ష్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం డిఎల్ పిఓ వేదవతిని పంచాయతీ కార్యదర్శులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శులు



రాజ్ కుమార్, వికాస్, నిట్టు, స్వరాజ్యం, ప్రమీల, మాలతి, రాజేందర్, అశోక్ , శ్యాం ప్రసాద్, సాంబరాజు, శ్రావణ్, శ్యామ్, అవినాష్, రంజిత్, మమత, శ్వేత, కృష్ణమూర్తి, సురేష్ రెడ్డి, షకీల్ అహ్మద్, సత్యనారాయణ, భరత్, సంతోష్, మహేష్, శ్రీనాథ్, నరసింహ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# గృహ సముదాయాల మధ్య 11కేవీ లైన్ వెయ్యొద్దు

**పనులనుఅడ్డుకున్న కుందయ్యపల్లి గ్రామస్తులు**

**విద్యుత్ లైన్ వేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరిక**

గణపురం మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య: గృహ సముదాయాల మధ్య నుండి 11 కెవి విద్యుత్ లైన్ వెయ్యొద్దని మండలంలోని కుందయ్యపల్లి గ్రామస్తులు పనులను అడ్డుకున్నారు. మండలంలోని చెల్పూరు గ్రామ పంచాయతీ పరిధి కుందయ్యపల్లిలో జనావాసాల మధ్య నుంచి ప్రమాదకరమైన విద్యుత్ 11 కేవీ లైన్ వేసేందుకు అధికారులు యత్నించగా శనివారం గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తాము గతంలో గ్రీవెన్ సెల్ లో కలెక్టర్ కు, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశామన్నారుఅయినప్పటికీ రియల్ ఎస్టేట్ వెంచర్ చేసిన వ్యవసాయ భూమిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న 11కేవీ లైన్ ను తొలగించి తమ కాలనీలో జనావాసాల మధ్య నుంచి వేయాలని వెంచర్ యజమాని, విద్యుత్ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే స్పందించి ఆ ప్రయత్నాలను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి కోసం అతడి భూమిలో నుంచి 11కేవీ విద్యుత్ లైన్ ను తొలగించి తమ ఇళ్ల మధ్యలోకి మార్చడం సరికాదన్నారు. అందుకే గుంతలు



తవ్వేందుకు వచ్చిన ట్రాక్టర్ ను అడ్డుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



## అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

## ఇల్లందు శాసనసభ్యులు ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం మార్చి 16 మేజర్ న్యూస్ (సూర్య): బయ్యారం మండల కేంద్రంలో రామాలయం నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య సన్మానించారు. అనంతరం బయ్యారం, జగ్గు తండ, గురుమేల్ల, వినోభ నగరం, గౌరారం గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 1.20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను మరియు బయ్యారం పెద్ద చెరువు కాలువ పనుల మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. అలాగే గౌరారం, కంబాలపల్లి, నామలపాడు, నారాయణపురం గ్రామాల సమీపంలో ఉన్నటువంటి వాగులపై నాలుగు చెక్ డ్యాముల నిర్మాణానికి 10.43 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా బయ్యారం, కొత్తపేట, రామచం ద్రపురం, కంబాలపల్లి, ఇసుకమేది పరిధిలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారునికి స్వయంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి ఇండ్లకు వెళ్లి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి బయ్యారం ఎంపీటీసీలు తిరుమల శైలజ, రెడ్డి తమ్మిశెట్టి కుమారి, గట్ల లక్ష్మి గణేష్, వజ్జ భద్రయ్య, బానోత్ మోహన్ జి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



భూక్య ప్రవీణ్ నాయక్,కొండపల్లి లక్ష్మీ మండల నాయకులు కంబాల ముసలయ్య, వేల్పుల శ్రీనివాస్, తగిరి సత్తి రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, తగిర నిర్మల రెడ్డి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.



# రాజీయే రాజమార్గం

## పరకాల ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి షాలిని

పరకాల, మార్చి 16, సూర్య న్యూస్: రాజీయే రాజమార్గమని పరకాల ప్రధాన జూనియ ర్ సివిల్ జడ్జి షాలిని లింగం అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని పరకాల న్యాయ స్థానం లో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి షాలిని లింగం అధ్యక్షతన లోక్ అదాలత్ నిర్వహించారు. మొత్తం 120 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి షాలిని మాట్లా డుతూ చిన్న , చిన్న కేసులలో కక్షిదారులు రాజీ కుదుర్చుకోవ డం వల్ల ధన, కాల హారణం జరగకుండా చూసుకోవాలన్నారు. తద్వారా సమాజంలో శాంతి సౌఖ్యాలు వెల్లి విరుస్తాయ ని అన్నారు. ప్రతి ఒక్కరు పట్ల ప్రేమ తో మెలగాలని న్యాయమూర్తి పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తి శంకర్, బారో అసోసియేషన్ అధ్యక్షులు చంద్రమౌళి, లోక్ అదాలత్ సభ్యులు ఒంటేరు రాజమౌళి, రవికుమార్, నరేష్ రెడ్డి, మేరుగు. శ్రీనివాస్, కె. శ్రీనివాస్, ఎల్. శంకర్, పరమేశ్వర్, వేణు యాదవ్, రమేష్, రాజు, రాహుల్, విక్రమ్, శ్రావణ్ కుమార్, వెంకటరమణ, ఏసిపి కిశోర్ కుమార్, ఏపిపి రుదిర తదితరులు పాల్గొన్నారు.




# కేసముద్రం మండలంలో ఎమ్మెల్యే మురళి నాయక్ విస్తృత పర్యటన

## పలు నిర్మాణ పనులకు శంకుస్థాపన

కేసముద్రం, మార్చి 16, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ శనివారం కేసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించారు. శనివారం ఉదయం తాళ్లపూస పెల్లి గ్రామంలోని లోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మురి నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించా రు.అనంతరం కల్వల గ్రామంలోని టి.ఎస్ మోడల్ స్కూల్ నందు వంటగది,డైనింగ్ హాల్ నిర్మాణానికి తన సొంత నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేసి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.అదేవిధంగా పాఠశాలలో నీటి ఎద్దడి సమస్య పరిష్కరించుటకై నూతన మోటారు ఏర్పాటుకు రూ.5 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ..పాఠశాల లో ఎలాంటి అవసరాలు ఉన్నా అభివృద్ధి పనులు చేయుటకు నిధులను సమకూర్చుతామని హామీ ఇచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించేందుకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే





మురళి నాయక్ అమీనాపురం గ్రామంలోని మండల అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.10 లక్షల మంజూరు చేసి, భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. అంబేద్కర్ భవనం పూర్తి అయ్యేంతవరకు కావలసిన నిధులను సమకూర్చి భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.కాగా ఎన్నికలకు ముందు ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు అంబేద్కర్ సంఘం నాయకులు ఎమ్మెల్యే మురళి నాయక్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆయా కార్యక్రమాలలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,జిల్లా నాయకులు గంట సంజీవరెడ్డి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,సీనియర్ నాయకులు కదిర సురేందర్,బండారు దయాకర్,మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,తరాల వీరేష్ యాదవ్, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ దామెరకొండ ప్రవీణ్ కుమార్, మహమ్మద్ అయూబ్ ఖాన్,గండి శ్రీనివాస్, ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ అశోక్ స్టాలిన్, అంబేద్కర్ సంఘం మండల గౌరవ అధ్యక్షులు పోలేపాక నాగరాజు,జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుటి సామేలు,జిల్లా ఉపాధ్యక్షు లు మందుల కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు తప్పెట్ల వీరన్న, సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, మండల ప్రధాన కార్యదర్శి నాగేల్లి శ్రీనివాస్,అధికార ప్రతినిధి సోమారపు శ్రీరాములు,గుజ్జునూరి బాబురావు, సోమారపు మదార్, విహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్,దండు శ్రీనివాస్,జల్లే జయరాజ్, అన్నెపాక వెంకన్న, మిట్ట గడుపుల ఆనందం, సాయిబాబా, మిట్ట గడుపుల బిక్షపతి, యాకూబ్, బిర్రు యుగేందర్, జల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో న్యాయవ్యవస్థ పాత్ర కీలకం

### ఏసీబీ కోర్టు ప్రారంభోత్సవంలో

### హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే




వరంగల్ లీగల్: మార్చి 16: మేజర్ న్యూస్ (సూర్య) సమాజంలో న్యాయవ్యవస్థ పాత్ర కీలకమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే అన్నారు. ఇటీవల వరంగల్ జిల్లాకు మంజూరైన ఏసీబీ కోర్టును, హనుమకొండ జిల్లాకు మంజూరైన అదనపు సీనియర్ సివిల్ కోర్టును, హనుమకొండ, వరంగల్ ఈ సేవ సెంటర్ లను, హనుమకొండ జిల్లాకు చెందిన డిజిటైజేషన్ సెంటర్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ అలోక్ ఆరాధే మాట్లాడుతూ న్యాయాధికారులు అర్థవంతమైన తీర్పులు ఇవ్వాలని, అలాగే న్యాయవాదులు తమ వృత్తిలో అంకిత భావంతో పనిచేయాలని అన్నారు. ఏసీబీ కోర్టు ను వరంగల్ లో ఏర్పాటు చేయడం వల్ల న్యాయవాదులకు, కక్షిదారులకు సమయం ఆదా అవుతుందని అన్నారు. ఈ కోర్టు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా హనుమకొండ జిల్లా కోర్టు ఉందని, డిజిటైజేషన్ ప్రక్రియను న్యాయవాదులు ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు మాట్లాడుతూ వరంగల్ జిల్లాకు తాను సుపరిచితుడనని, తాను పుట్టింది మహబూబాబాద్ జిల్లాలో అని, తన చదువు అంతా వరంగల్ లోని కొనసాగిందన్నారు. 30 ఏళ్ల తర్వాత వరంగల్ జిల్లాకు వచ్చానని చాలా సంతోషంగా ఉందన్నారు. కేసుల పరిష్కారంలో న్యాయవాదులు సహకరిస్తే కేసుల పెండెన్సీ తగ్గుతుందని అన్నారు. అనంతరం మరో అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రెండు నూతన కోర్టులు, ఈ సేవ డిజిటైజేషన్ సెంటర్లను సాధించుకున్న వరంగల్ న్యాయవాదులకు ప్రజలకు శుభాభివందనాలు తెలిపారు. నల్గొండ జిల్లాలో కూడా డిజిటైజేషన్ సెంటర్ ను వచ్చేవారం ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. అనంతరం హనుమకొండ, వరంగల్ జిల్లాల పోర్టుఫోలియో జడ్జి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ వరంగల్ చారిత్రాత్మక ప్రదేశమని, ప్రధాన న్యాయమూర్తి వరంగల్ కు రావడం ఆనందంగా ఉందన్నారు .ఏసీబీ కోర్టు కేసులకు సంబంధించిన ఇటీవల సుప్రీంకోర్టు హైకోర్టు ఇచ్చిన తీర్పులను న్యాయవాదులు పరిశీలించుకుని విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. తమ కేసులలో నేర్పుగా వ్యవహరిస్తే ఆయా కక్షిదారులకు న్యాయం చేకూరుతుందన్నారు. న్యాయవాదులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అప్డేట్ కావాలని. సీనియర్, జూనియర్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. అనంతరం వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కోక రాధాదేవి, ఎం కృష్ణమూర్తిలు మాట్లాడుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వరంగల్ కు విచ్చేసి నూతన కోర్టులను ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బార్ కౌన్సిల్ మెంబర్లు దుస్సా జనార్దన్, బైరపాక జయకర్, హనుమకొండ వరంగల్ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు వై శ్యాంసుందర్ రెడ్డి, ఈ ఆనందమోహన్లు మాట్లాడారు .ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తులు, సహాయ న్యాయమూర్తులు, పలువురు మెజిస్ట్రేట్ లు, ఇరు జిల్లాల బార్ అసోసియేషన్ల కార్యవర్గాలు, అదనపు పీపీలు ,పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# బలరామున్ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్



మహబూబాబాద్, టౌన్, మార్చి16, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో శనివారం సాయంత్రం మహబూబాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ సన్నాక సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట అభ్యర్థి పోరిక బలరాం నాయక్, శాసనసభ్యుడు డాక్టర్ మురళి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ ఎంపీగా ఉన్న మాలోత్ కవిత పార్లమెంట్ స్థానానికి చేసింది ఏమీ లేదు అన్నారు. అక్కడ తండ్రి ఇక్కడ బిడ్డ ఈ రెండు నియోజకవర్గాలను దోచుకున్నారని తెలిపారు. ప్రజలను పట్టించుకోలేదని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీలు రెండు దొంగలుగా మారాయని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. ఎమ్మెల్యే మురళి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారటీలను పూర్తి చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట పెట్టుకుందని తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా మహబూబాబాద్ నియోజకవర్గం, పార్లమెంటు స్థానాన్ని అభివృద్ధి చేశానన్నారు. ప్రభుత్వంలో ఉండి కేంద్ర మంత్రిగా పనిచేసిన నేను అనేక వివిధ రకాల ట్రైన్లను నిరుద్యోగులకు వరాలు, రోడ్లు బ్రిడ్జిలను, మంజూరు చేసిన ఘనత నాకే దక్కిందన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సోనియమ్మ దయతో నాకు కేంద్ర మంత్రిగా అవకాశం ఇచ్చారన్నారు. జోల పట్టి అడుగుతున్నాను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాన చేయాలని తెలిపారు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శాసనసభ్యుడు డాక్టర్ మురళి నాయక్ నిన్న 50వేల ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటేవచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బలరామును 75 వేల భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇద్దరు ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారని వారితో పాటుగా నేను కూడా మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి భారీ మెజారిటీతో గెలిపించు కోవాలని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలను తీసుకోరావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా ఊపు కొనసాగించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే ఊపుని కొనసాగించాలని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు, మాజీ సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గిరిజనులకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్



## కాంగ్రెస్ యువజన నాయకులు విజయ్ నాయక్

మరిపెడ,మార్చి 16,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది.గిరిజనులకు ప్రత్యేక కార్పొరేషన్ సేవాలాల్ మహారాజ్ లంబాడా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గిరిజన నాయకులు, కార్యకర్తలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం నుండి మాకు ఎలాంటి సాయం అందలేదు మా ఓట్ల ద్వారా గెలిచి గిరిజనులకు మొండి చెయ్యి చూపించడం జరిగింది అని.కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన మూడు నెలల్లోనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి మా లంబాడిలకు ప్రత్యేక అభివృద్ధి కోసం పాటుపడుతున్నందుకు సంతోషం అని అన్నారు.డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డా.రాంచంద్రు నాయక్ ను కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం, సేవాలాల్ మహారాజ్ చిత్రపటం అందచేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ లంబాడా కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి వార్యులు రేవంత్ రెడ్డి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన కార్యకర్తలు జరుపుల విజయ్ నాయక్, సుధాకర్ నాయక్, దరంసోత్ రామకృష్ణ నాయక్, సురేష్ నాయక్, రవి నాయక్, వీరన్న నాయక్, నరేష్ నాయక్, భోజ్య నాయక్, ప్రవీణ్ , రాజశేఖర్, శ్రీను నాయక్, పవన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న గూడూర్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా

# గుగులోతు లక్ష్మణ్ నాయక్

మరిపెడ,మార్చి 16,మేజర్ న్యూస్(సూర్య):చిన్న గూడూర్ బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా బాబోజి తండా పగిడిపల్లి గ్రామపంచాయతీ తండా వాసి అయిన లక్ష్మణ్ నాయక్ చిన్న గూడూరు మండల పార్టీ అధ్యక్షునిగా, బిజెపి జిల్లా అధ్యక్షులు వైవి రావు నియమించడం జరిగింది. గుగులోతు లక్ష్మణ్ నాయక్ గత పది సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని అన్ని కార్యక్రమం నిర్వహించారు తను చేసిన పనులను బట్టి పార్టీ



గుర్తించి మండల అధ్యక్షుడు ఇవ్వడం జరిగింది ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు వైవి రావుకి, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, మోసంగి మురళి,రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జెడ్పి సీఈవో విజయలక్ష్మి



గణపురం మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య: గణపురం ఎంపీడీవో కార్యాలయ అభివృద్ధికి మంజూరైన నిధులతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని జెడ్పి సీఈవో విజయలక్ష్మి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కోసం రూ.40 .50 లక్షలు మంజూరు కాగా శనివారం జడ్పీ సీఈవో విజయలక్ష్మి ఎంపీపీ కావటి రజిత రవీందర్ వైస్ ఎంపీపీ అశోక్ ఎంపీడీవో భాస్కర్ కోఆప్షన్ సభ్యుడు చోట మియా ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు ఎంపీడీవో ఆఫీస్ కు సిసి రోడ్డు వైరింగ్ చైర్స్ తదితర అభివృద్ధి కోసం విధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకస్మిక మరణం పొందిన రాకేష్‌కి ఘన నివాళి



నెల్లికుదురు మార్చి 16 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బూరగడ్డ రాకేష్ శనివారం తెల్లవారుజామున గుండెపోటుకు గురై మృతి చెందిన విషయం తెలుసుకొనిమండల కేంద్రంలోఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి పాత్రికేయులుపంచాయతీ కార్యదర్శులతో కలిసి రాకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాకేష్ తో విధులు నిర్వహించినపంచాయతీ కార్యదర్శులు సన్నిహితులు కన్నీటి పర్యంతం అయ్యారు.నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ యాదగిరి రెడ్డి,సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు భీముడు నాయక్,పంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్ అసిస్టెంట్లు, ఎంపీడీవో కార్యాలయసిబ్బంది,గ్రామ నాయకులు సలుగుహనుమంతు తదితరులు ఉన్నారు

# యాకన్న గూడెంలో కమ్యూనిటీ పోలీసింగ్

## వెంకటాపురం మండల ఎస్సై ఆర్ అశోక్

వెంకటాపురంవెంకటాపురం నూగూరు మార్చి 16 మేజర్ న్యూస్: సూర్య ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని యాకన్న గూడెం గ్రామంలో వెంకటాపురం మండల ఎస్సై ఆర్ అశోక్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించడం జరిగినది ఇందులో ప్రధానంగా మద్యం గంజాయి సేవించడం వలన కలిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించడమైనది గ్రామస్తులందరూ కూడా ఏకగ్రీవంగా గ్రామంలో పూర్తిగా మద్యపానమును నిషేధించుటకు పోలీస్ సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగినది ఇకనుంచి గ్రామంలో గుడుంబా మద్య పానం అమ్మబోమని గ్రామస్తులందరూ ఏకగ్రీవ తీర్మానం చేయడ మైనది బడి వయస్సు కలిగిన పిల్లలందరినీ తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది అదేవిధంగా సరైన అర్హత ఉండి ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం కావాలి అనుకుంటున్న వారికి వెంకటాపురం పోలీస్ తరపున వారు ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడంలో





అన్ని విధాల సహకరిస్తామని వారికి తెలియపరచడమైనది గ్రామంలో యువత చెడు వ్యసనాలకు గంజాయి కోడిపందాలు పేకాట వంటి వాటికి బానిస కాకుండా చదువు పైన దృష్టి సారించి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని గ్రామస్తులకు తెలియపరచడమైనది మీకేమైనా సమస్యలు వచ్చినప్పుడు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించవలసిందిగా కోరడమైనది.. అదేవిధంగా మీ గ్రామంలోనికి ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చినట్లయితే వెంటనే పోలీస్ వారికి తెలియపరచవలసిందిగా గ్రామస్తులను కోరడమైనది త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలు సజావుగా సాగేందుకు అందరు సహకరించవలసిందిగా అదేవిధంగా నిషేధిత మావోయిస్టు పార్టీకి ఎవరైనా ఏ విధంగా సహకరించిన వారి పైన చట్టరితే చర్యలు తీసుకొనబడునని గ్రామస్తులను కోరడమైనది ఆ తర్వాత తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాలను సందర్శించి విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సివిల్ పోలీస్ సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు

## తొర్రూర్ అర్బన్ బిజెపి అధ్యక్షుడిగా అలిసేరి రవిబాబు

### పాలకుర్తి నియోజకవర్గ, కన్వీనర్ పూసల శ్రీమాన్



తొర్రూర్ మార్చ్ 16 మేజర్ న్యూస్ (సూర్య): గత 30సం నుండి వివిధ బాధ్యతలు స్వీకరించిన(బీజేపీ మండల కార్యవర్గ సభ్యులు బీజేపీ దళిత మోర్చా మండల, అధ్యక్షుడి గా. బీజేపీ చెన్నూరు నియెజకవర్గ కో కన్వీనర్ గా.దళిత మోర్చా చెన్నూరు నియెజకవర్గ కన్వీనర్ గా.ఉమ్మడి వరంగల్ జిల్లా దళిత మోర్చా కార్యదర్శి గా. ఖిఇ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా.ఖిఇ మోర్చా మహబుబాబాద్ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ గా.బాధ్యతలు నిర్వర్తించిన, అలిసేరి, రవిబాబుకు, బీజేపీ తొర్రుర్ మున్సిపల్ అర్బన్ అధ్యక్షుడిగా ,అవకాశం కల్పించిన బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షులు , యలమంచిలి .వెంకటేశ్వర రావు, . బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ ,లేగా .రామ్మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు మొసంగి .మురళి ,ధర్మారావు. వెంకన్న ,బీ.జే.పీ .రాష్ట్ర నాయకులు ,, పాకనాటి దామోదర్ రెడ్డి ,బీ.జే.పీ. పాలకుర్తి నియెజక వర్గ కన్వీనర్ పూసలు. .శ్రీమన్నారాయణ గారికి. తొర్రుర్ మున్సిపల్ 15వ వార్డు కౌన్సలర్ బీజేపీ జిల్లా కార్యదర్శి కోలుపుల .శంకర్ మరియి జిల్లా నాయకులకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు. బీ.జే.పీ .పార్టీని బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటూ,. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అందరిని ఏకం చేసుకొని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్ధి గెలుపే దెయ్యంగా కష్టపడి తొర్రుర్ మున్సిపల్ పరిధిలో అత్యధిక ఓట్ల మెజారిటీ సాధించడానికి కృషి చేస్తానని, ఈ సందర్భంగా బీజేపీ తొర్రుర్ అర్బన్ అధ్యక్షుడు గా నా నియమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ధన్యవాదాలు. మీ.అలిసేరి రవిబాబు బీజేపీ తొర్రుర్ అర్బన్ మున్సిపల్ అధ్యక్షులు.

### దివంగత జడ్పీటీసీ వేం పురుషోత్తమన్న జయంతి సందర్భంగా

## విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



కేసముద్రం, మార్చి 16, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం మాజీ జడ్పీటీసీ అర్పనపల్లి గ్రామ ముద్దు బిడ్డ దివంగత వేం పురుషోత్త రెడ్డి జయంతి పురస్కరించుకొని ఆయన కుటుంబ సభ్యులు శనివారం అర్పన పల్లి గ్రామానికి చెందిన విద్యార్థినిలకు సైకిళ్ళు పంపిణీ చేశారు. వివరాలలోకి వెళితే.. అర్పణపల్లి గ్రామానికి చెందిన 8,9,10 వ తరగతి విద్యార్థులు ఉప్పరపల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో విద్యనభ్యసించేందుకు ప్రతిరోజు నడుచుకుంటూ వెళుతున్నారు. విషయం తెలుసుకున్న దివంగత వేం పురుషోత్తం రెడ్డి కుమారులైన వేం చేతన్ రెడ్డి, చరణ్ రెడ్డి వెంటనే స్పందించి తమ తండ్రిగారైన దివంగత వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం ఉప్పరపల్లి జడ్పీ హైస్కూల్ లో 8,9,10 వ తరగతులు చదువుతున్న 11మంది బాలికలకు వేం పురుషోత్తం రెడ్డి సతీమణి ఉమ,కుమారులు వేం చేతన్, వేం చరణ్ తో పాటు మనవండ్ల చేతుల మీదుగా సైకిళ్ళు, బాక్స్, పరీక్ష ఫ్యాడ్ లు, పెన్నులు అందజేశారు. దీంతోపాటు అర్పణపల్లి ప్రభుత్వ పాఠశాల 5,6,7 తరగుతల విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్ లు, పెన్నులు, బాక్స్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు అర్పనపెల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ఒకరు ఒక పాఠశాలకు మాత్రమే చైర్మన్‌గా వ్యవహరించాలి

### టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బాలు

### అమ్మ ఆదర్శ పాఠశాలకమిటీలను సమీక్షించాలి

నెల్లికుదురు మార్చి 16 మేజర్ న్యూస్(సూర్య): అమ్మ ఆదర్శ పాఠశాలకమిటీలను సమీక్షించి ఒకరు ఒక పాఠశాలకు మాత్రమే చైర్మన్గా వ్యవహరించేట్లుజాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. శనివారంమండలంలోనిఆలేరుపాఠశాలలో ఏర్పాటుచేసినసమావేశంలోటి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు గుగులోతుబాలు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిపర్యవేక్షణ నిధులవినియోగం వంటిపనులనిమిత్తంగతంలో పాఠశాలల యాజమాన్య కమిటీలస్థానంలో అమ్మఆదర్శ కమిటీలనురాత్రికి రాత్రి ఏర్పాటుచేశారని అన్నారు.గ్రామైక్య మహిళా సంఘం అధ్యక్షురాలు చైర్మన్గా,ప్రధానోపాధ్యాయులు సబ్ కన్వీనర్ గా,విద్యార్థుల తల్లులను సభ్యులుగా నియామకం చేస్తూ మార్గదర్శకాలు విడుదల చేశారని,ఈ నిబంధనలతో బడికి ఏమాత్రం సంబంధంలేని ఏ ఏ పీ సి చైర్మన్ లుగాప్రేమించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అసలు పాఠశాల ఆవాస ప్రాంతమైనతండా,గూడెం,గ్రామంనివాసితులు కాకుండా వేరే తండా కి చెందినగ్రామైక్య సంఘం అధ్యక్షులనుచైర్మన్గా నియమించడం అసంబద్ధ నిర్ణయం అని అన్నారు.ప్రధాన కార్యదర్శి సంఘ శ్రీనివాస్ మాట్లాడుతూగ్రామైక్య సంఘం అధ్యక్షురాలు ఒక్కరే ఒక పాఠశాలకు చైర్మన్గా వ్యవహరించాలని,ఒక్కరు నాలుగైదు పాఠశాలకు వ్యవహరించడంపాఠశాలలోని సమస్యలు పరిష్కరించడానికి ఎలా దోహదపడుతుందో ప్రభుత్వం ఆలోచించి ఈఅంశాలనుపరిగణలోకి తీసుకొని,నిబంధనలు సవరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉదయ్,కిరణ్,గోవర్ధన్,రవి,నవీన్, శ్రీరామ్,ప్రవీణ్ కుమార్, సైదులు,పాషతదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో వరంగల్లో 4713, హనుమకొండలో 3501 కేసుల పరిష్కారం

వరంగల్ లీగల్: మార్చి 16; మేజర్ న్యూస్ (సూర్య )జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లాలో 4713 కేసులు, హనుమకొండ జిల్లాలో 3,501 కేసులను పరిష్కారం చేసినట్లు వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవ సంస్థల చైర్మన్లు, ప్రధాన న్యాయమూర్తులు కోక రాధాదేవి, ఎం కృష్ణమూర్తిలు శనివారం తెలిపారు. వరంగల్ జిల్లాలో 9 పరిష్కార బెంచ్ లను ఏర్పాటు చేశామని ,ఇందులో 47 13 పెండింగ్ కేసులను పరిష్కారం చేశామని పేర్కొంటూ ,ఇందులో 49 సివిల్ కేసులు, 28 మోటారు ప్రమాద బీమా కేసులు పరిష్కారం కాగా ఆయా మోటారు ప్రమాద బీమా కక్షిదారులకు ఆయా బీమా సంస్థలు ఒక కోటి 40 లక్షల 92 వేల 176 లను నష్టపరిహారంగా బాధితులకు చెల్లించాయన్నారు .అలాగే 4664 క్రిమినల్ కేసులు బ్యాంకు ఫ్రీ లిటిగేషన్ కేసులు5 పరిష్కారం కాగా ఆయా రుణగ్రస్తులు బ్యాంకులకు బకాయి పడిన 21 లక్షల 20 వేలను చెల్లించి పరిష్కారం చేసుకున్నట్లు తెలిపారు. బిఎస్ఎన్ఎల్ సంస్థకు సంబంధించిన 13 కేసులు కూడా పరిష్కరించినట్లు పేర్కొన్నారు. అలాగే హనుమకొండ జిల్లాలో 9 పరిష్కార బెంచ్ లు ఏర్పాటు చేశామని ,వాటి ద్వారా 3501 కేసులను పరిష్కారం చేశామని ఇందులో 39 సివిల్ ,మోటారు ప్రమాద బీమా కేసులు





24 పరిష్కారం కాగా ఆయా బాధిత కక్షిదారులకు ఒక కోటి 13 లక్షల 75 వేల రూపాయలను నష్ట పరిహారముగా ఆయ భీమా సంస్థలు చెల్లించి పరిష్కారం చేసుకున్నాయని తెలిపారు. అలాగే 3455 క్రిమినల్ కేసులు, 7 బిఎస్ఎన్ఎల్ కేసులను పరిష్కారం చేసుకున్నార ని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు వై.సత్యేంద్ర, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవ సంస్థల కార్యదర్శి, న్యాయమూర్తులు యం.సాయి కుమార్, జె.ఉపేందర్ రావు, ఇతర న్యాయమూర్తులు, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు ఎలుకుర్తి ఆనంద్ మోహన్, వై శ్యాంసుందర్ రెడ్డి, న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.